


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

గురువారం 23 జనవరి 2025

## బేటీ బచావో బేటి పడావో పోస్టర్స్‌ను ఆవిష్కరించిన
## : జిల్లా కలెక్టర్ మను చౌదరి



మిగతా 5లో

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు
## -అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్



బెజ్జంకి,సూర్యన్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ చెప్పారు.బుధవారం మండల పరిధిలోని తలారివాని పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ పాల్గొన్నారు.ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు ఎంపికైన అర్హుల జాభితాను గ్రామ సభలో అధికారులు వెల్లడించారు.జాబితాలో పేర్లురాని అర్హులు అందోళన చెందకుండా మళ్లీ దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తారని అదనపు కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ప్రత్యేకాధికారి నాగారాణి,ఏఈఓ భరత్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు కాంగ్రెస్ ఇచ్చిన ఇంటి స్థలాలు లాక్కున్న బిఆర్ఎస్ ప్రభుత్వం
## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం
## : డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



సిద్దిపేట:మేజర్ న్యూస్: అధికారంలో ఉన్నన్ని రోజులు పేదలను పట్టించుకోకపోగా పది సంవత్సరాలు ఒక్క పేదవాడికి రేషన్ కార్డ్ కూడా మంజూరు చేయకుండా కాలయాపన చేసి అధికారం పోగానే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు.బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మీసం నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే ఓర్వలేని తనంతో ప్రభుత్వంపై,ముఖ్యమంత్రిపై హరీష్ రావు విమర్శలు చేయటం తన దివాలా కోరు తనానికి నిదర్శనమన్నారు.అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు న్యాయం చేయకుండా కాంట్రాక్టర్ లకు లబ్ధి చేకూర్చిన హరీష్ రావు పేదలను ప్రభుత్వంపైకి రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.అర్హులందరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలు అందిస్తామన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు పంచిన ఇంటి స్థలాలను హరీష్ రావు అధికారంలో ఉన్నప్పుడు లాక్కున్న విషయం పేద ప్రజలు మర్చిపోలేదన్నారు.ప్రభుత్వంపై కానీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కానీ అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కల్లూరి నర్సయ్య,గోనె పల్లి సంపత్,చాంద్ పాషా,ఉడుత నాగరాజ్,ప్రశాంత్ రెడ్డి,నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను
### బాధితులకు అందజేసిన
### : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



మిగతా 5లో

## ఫతేఖాన్ దర్గా 140 ఉర్సు లో పాల్గొన్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలోని ఫతేఖాన్ దర్గా 140 ఉర్సులో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన దర్గా కమిటీ సభ్యులు ఉర్సు సందర్భంగా ప్రజలకు కావలసిన ఏర్పాట్లు చేసినందుకు జగ్గారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం ఖవాలీ

కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సారి కూడా ఇక్కడ ఉర్సుకు వొచ్చానని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు సమద్, సభ్యులు కౌన్సిలర్ షఫీ, కూన సంతోష్, మసూద్, మొయిద్, పర్వేజ్, రహ్మత్, తహెర్ పాషా, అమెర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య**




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినటువంటి నాలుగు పథకాల అమలుకై నిర్వహించినటువంటి గ్రామ సభలో ప్రజల నుంచి వచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు రైతు భరోసాకు సంబంధించిన ప్రజలకు అందుతాయాని మండలంలోని మహాబత్పూర్ గ్రామంలో బుధవారం నాడు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ నిర్వహించిన వారు పాల్గొని మాట్లాడారు ప్రజా పాలన లో భాగంగా ప్రజా పాలన పిర్యాదు లో భాగంగా ప్రజలు తెలిపిన వివరాలు అధికారులు స్వీకరించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ స్పెషల్ అధికారి తహసిల్దార్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, షరీఫ్,ఏఈఓ,దిపికా,జునియర్ అసిస్టెంట్ జయశ్రీ, ఉపసర్పంచ్ సంతు పాటిల్, నాయకులు లక్ష్మణ్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ ప్రజా పాలన గ్రామసభలు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వివిధ పథకాల గురించి రాయికోడ్ మండలంలోని కోడూర్ గ్రామం లో బుధవారం నాడు గ్రామ సభ నిర్వహించడం జరిగింది వికలాంగుల వద్దకే వెళ్లి దరఖాస్తులు తీసుకోవడం జరింగింది, ఈయొక్క కార్యక్రమంలో మండల ఎంపిడిఓ ఎం ఎం షరీఫ్,రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు ప్రభాకర్,సీనియర్ నాయకులు రఫిక్,కోడుర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్,అంజి,నరసింహారెడ్డి దానియల్,రాములు,అశోక్, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు లో ఎవరు ఆందోళన చెందవద్దు

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య**




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంక్షేమ పథకాల కొరకు ప్రజలు గ్రామసభలో దరఖాస్తులు ఇవ్వవచ్చని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య తెలిపారు మండలంలోని మామిడిపల్లి గ్రామంలో బుధవారం నాడు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో మాట్లాడారు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు ప్రజలు గ్రామసభలో దరఖాస్తులు ఇవ్వచ్చని ప్రజలకు సూచించారు ఎవ్వరు కూడా అధైర్య పడకూడదని తెలిపారు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించిందని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్పష్టం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమిత్ పాషా, మాజీ ఎంపిటిసి చాంద్ పాషా, మాజీ కోఆప్షన్ మెంబర్, జహీర్, పిఎసి మాజీ చైర్మన్ నజీర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తహ, మరియు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



మిరుదొడ్డి,మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన పసులకాడి సంధ్య (31500),ఎం.డి. రహమోద్దీన్(13000),గొట్టం లత (11000),సత్తు రాజిరెడ్డి (9000),చెన్నాయి బాలమల్లు(7500)వనం వరుణ్ సందేశ్(10500),గున్నాల పర్శరాంలు(22500)కు లబ్దిదారులకు చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుకూరి లింగం మాజీ ఎంపీటీసీ గొట్టం భైరయ్య,టి.కె.ఆర్ సేన ఛైర్మెన్ పసులకాడి రమేష్ యాదకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించిన

**మండల వ్యవసాయ అధికారి మల్లేశం**




మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్ద చెప్యాల గ్రామం లో బుధవారం రోజున మండల వ్యవసాయ అధికారి మల్లేశం అధ్యక్షన రెవెన్యూ, పంచాయతీ రాజ్, %జు+టా% అధికారుల సమన్వయముతో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా ,కొత్త రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబందించిన అర్హత విధి విధానాలు, అర్హులైన వరి జాబితా చదివి వినిపించడం జరిగింది. అలాగే ఎవరైనా అర్హులు జాబితా లో లేకపోతే అప్లికేషన్లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులు, ప్రజాప్రతినిధులు గ్రామ యువత పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

**-ఎస్సై కృష్ణారెడ్డి**




బెజ్జంకి,సూర్యన్యూస్: ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారిద్దమని ఎస్సై కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా బుధవారంమండల కేంద్రంలో యువకులకు,వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరి నిబంధనలు పాటించాలన్నారు.హెల్మెట్ ధరించాలని,ట్రిపుల్ రైడ్,రాంగ్ డ్రైవింగ్ నేరమని హెచ్చరించారు.వాహనం నడిపే సమయంలో సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.యువకులు,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమరసతను అందరూ పాటించాలి

**: ప్రధానాచార్యులు వీరప్ప**




పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : సామాజిక సమరసత లో భాగంగా సమాజంలో అందరూ సమానమే అనే విధంగా పాటించాలని పెద్ద శంకరంపేట శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రధానాచార్యులు వీరప్ప అన్నారు... బుధవారం పేటలోని శ్రీ సరస్వతి శిక్ష మందిర్ లో కర్మచారిని విట్టా బాయ్.. వాహన చోదకుడు బాగయ్య.. అనుచరుడు అనంతస్వామి లను పాఠశాల తరఫున సన్మానం చేశారు.. మాతృ పితృ భావనలతో అందరిని పలకరించాలన్న ఉద్దేశంతో అందరూ కుటుంబ సభ్యులుగా పలకరింపు చేయాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి క్రాంతిలాల్ ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు.. మధు.. అకాడమిక్ ఇంచార్జ లక్ష్మీనారాయణ ఆచార్య బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి

**: జిల్లా ఏఎస్ఓ నవీన్**




పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ జిల్లా ఏఎస్ఓ నవీన్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట స్కూల్ కాంప్లెక్స్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ఎఫ్ ఎల్ ఎన్ బోధన విధానం పై అనుసరించాల్సిన పలు విషయాల గురించి ఉపాధ్యాయులకు ఆయన పలు సూచనలు సలహాలు చేశారు.. ఆన్ లైన్ ఎంట్రీ.. పాఠశాల అకాడమిక్ అంశాలకు సంబంధించిన వివరాల గురించి సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

### తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి

**మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ**







తూప్రాన్: మేజర్ న్యూస్ : సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ను తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, వేర-ువేరుగా ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో జయ చంద్రారెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారదిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి పల్వాన్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగుల హాజరు పట్టికను ప్రతి బుధవారం నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించి ల్యాబ్ లో నిర్వహిస్తున్న రక్త పరీక్షల నమూనాలు సేకరించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల మందులతో పాటు ఏ ఆర్ వి, ఏ ఎస్ వి వ్యాక్సిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని కాలం చెల్లిన మందులపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వివిఎం ద్వారా ఎప్పటికప్పుడు టెంపరేచర్ రిజిస్టర్లో నమోదు చేయాలని తల్లి బిడ్డల సంక్షేమ కార్యక్రమాల పనితీరు మెరుగుపరచుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రసవం కొరకు అన్ని రకాల వైద్య సేవలు ఉండే ఆసుపత్రికి పంపించాలని సూచించారు. అనంతరం తమ సిబ్బందికి పలు



సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ నారాయణరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రజిత, ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంతోనే కుటుంబం ఆర్థికంగా దెబ్బతీస్తుంది : సిఐ విద్యాసాగర్

కొండపాక మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాద వారనకు ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు పాటించి కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉండాలని రోడ్డు ప్రమాదానికి గురైతే వారి కుటుంబం ఆర్థిక పరిస్థితులు పడుతుందని త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ అన్నారు మంగళవారం రాత్రి మండల పరిధిలోని అమ్మం పల్లి గ్రామంలో ప్రజలను చైతన్యపరిచి కానీ కనువిప్పు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు పోలీస్ కళాబృందంతే ముందు నూతన చైతన్య పరిచే విధంగా కార్యక్రమంలో నిర్వహించి యువతకు చెడు అలవాట్లకు బానిసలు అయితే మీ జీవితాలు ఎలా ఉంటాయో తెలియజేశారు మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ ధరించి నాలుగు చక్రాల వాహదారులు సీట్ బెల్ట్ పెట్టుకుని డ్రైవ్ చేయాలని సూచించారు చాలా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నది రోడ్డు ప్రమాదం వల్ల కుటుంబం ఆర్థికంగా మానసికంగా దెబ్బతింటుందని సిఐ అన్నారు ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ జీవితాలను కుటుంబాలను రక్షించుకోవాలని యువతకు సూచించారు యువత ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలని తెలిపారు గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి వాహనాలు సురక్షిత ప్రాంతాలకు క్షేమంగా చేరాలని వారికి సూచించారు గ్రామంలో కూడా నమ్మకాలు రోడ్డు ప్రమాదాలు గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల



కలిగే అనర్థాలు మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుగ్మతల గురించి పోలీస్ కళాబృందం సభ్యులు బాలు తిరుపతి తిరుమల రాజు రాజు తెలంగాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు శ్యాంసుందర్ కనకయ్య హరిప్రసాద్ బిక్షపతి ప్రకాష్ శైలజ నాటక పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు యువతీ యువకులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రమాద వశాత్తూ చెరువులో పడి వ్యక్తి మృతి

అక్బర్ పేట/ భూంపల్లి,మేజర్ న్యూస్ : ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మరణించిన సంఘటన మండల పరిధిలోని చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన షేర్ల రంజిత్ మరణించినట్లు బుధవారం రోజున పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21 నాడు సాయంత్రం ఐదు గంటల సమయంలో మృతుడు షేర్ల రంజిత్ తండ్రి పేరు నరసింహులు వయసు 33 సంవత్సరాలు బయటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుండి బయలుదేరినాడనీ భార్య స్వరూప ఫిర్యాదు లో తెలిపినట్లు చెప్పారు. ఆ రోజు రాత్రి ఎంత సేపైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అతని కోసం వెతకగా పోత రెడ్డి పేట గ్రామ శివారులో గల పెద్ద చెరువు వద్ద రంజిత్ యొక్క బండి కనిపించింది కొద్దిగా ముందుకు వెళ్లి చూడగా చెరువు గట్టు పక్కన మృత్యునికి సంబంధించిన ఫోను మరియు చెప్పులు కనిపించినట్లు తెలిపారు. అనుమానం వచ్చి గ్రామస్తుల సహాయంతో చెరువు లోపల వెతకగా రంజిత్ మృతదేహం కనిపించిందన్నారు. మృతుడికి తరచుగా కాలకృత్యాల గురించి చెరువు వద్దకు



మృతుడు షేర్ల రంజిత్ ( ఫైల్ ఫోటో)



వెళ్లి అలవాటు ఉంది.. అదే మాదిరిగా నిన్న సాయంత్రం కూడా చెరువు వద్దకు వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మరణించినట్లు తెలిపారు. ఇట్టి విషయంలో కుటుంబ సభ్యులకు గానీ ఫిర్యాదుకు గాని ఎవరికి ఎలాంటి అనుమానం లేదనీ భార్య తెలిపినట్లు చెప్పారు. మృతుడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు ఎస్ఐ హరీష్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి కి కంటి ఆపరేషన్ జరిగినందున మరియు అదే గ్రామానికి చెందిన చాకలి మొగులయ్య కుమారుడికి రోడ్డు ప్రమాదం జరిగినందున అట్టి విషయం తెలుసుకుని బుధవారం వారి స్వగ్రాహానికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, మాజీ సర్పంచ్ పండరి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిరయ్య, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రప్ప, హనుమాన్లు, వెంకయ్య, పేతురు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకే సంక్షేమ పథకాలు : ఎమ్మార్వో విజయలక్ష్మి




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలంలో రెండో రోజు గ్రామ సభలు వెంకటయ్య పల్లి, నాగులపల్లి, కిష్టాపూర్, కోనయ్యపల్లి పి.బి, ఇమాంపూర్, నర్సంపల్లి గ్రామాలలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు, ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు పెట్టుకున్న వాటిల్లో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామాలలో నాలుగు పథకాల కోసం గ్రామ సభలు ఏర్పాటు చేసి ఏ సమస్యలు ఉన్న పరిష్కరించడం ఎందుకు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్వో విజయలక్ష్మి లిస్టో పేరు లేని వారు మళ్లీ అప్లై చేసుకోవచ్చు అని ప్రజల నుంచి వినతి అభ్యంతరాలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రేమ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు, తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో రోజు గ్రామసభలు నిర్వహించి వార్డులలో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా సంక్షేమ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నటువంటి రేషన్ కార్డు నిరుపేద కుటుంబాలకే చెందుతాయని మున్సిపల్ చైర్పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ పేర్కొన్నారు, వార్డు ప్రజలు ప్రజా పాలల్లో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నటువంటి పేర్లు లేని వారు మళ్లీ చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కూచారం గ్రామంలో జరిగిన గ్రామసభ రసాభాసగా

### సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు

తూప్రాన్ :మేజర్ న్యూస్ : కూచారం గ్రామంలో రెండోరోజు గ్రామ సభలో నాలుగు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లు, ఆర్డీవో మరియు స్పెషలాఫీసర్ లక్ష్మయ్య చదివి వినిపించారు, దీనిపైన గ్రామ ప్రజలు తీవ్ర అభ్యంతరాలు తెలిపారు, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రకటించిన లబ్ధిదారుల పేర్లలో దాదాపు 80% ఇండ్లు ఉన్నవాళ్లకే మళ్లీ కొత్తగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని, ఇండ్లు ఉన్నవాళ్ళకు కాకుండా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, తక్షణమే ఫీల్డ్ వెరిఫికేషన్ మల్లొకసారి చేసి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఎంపీ ఓ లక్ష్మయ్య నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ పేర్కొన్నారు, ఇందిరా ఆత్మీయ భరోసా పథకాన్ని ఒక ఎకరం లోపు భూమి ఉన్న ప్రతి ఉపాధి హామీ కూలీలకు వర్తింపజేయాలని ఆర్డీవో జయ చంద్రారెడ్డిని ఉదయ్ రంజన్ గౌడ్ కోరారు. అలాగే గత సంవత్సరం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తీసుకున్నటువంటి దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు తదితర



పథకాలకు సంబంధించి ఎవరికి కూడా ఎటువంటి ప్రయోజనం కలగలేదని, ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులన్నీ వృధా అయ్యాయని, ఇప్పుడు మళ్లీ కొత్తగా అప్లికేషన్లు పెట్టమని అధికారులే ప్రజలకు చెప్పడం ప్రజలను వంచించడమేనని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో గ్రామసభ

### పటిష్టమైన పోలీస్ బందోబస్తు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోల్ గ్రామంలో ప్రజా పాలన భాగంగా బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామసభను సందర్శించిన గజ్వేల్ ఏసీబీ పురుషోత్తంరెడ్డి, తొగుట సీఐ లతీఫ్, గ్రామసభను ప్రశాంతమైన వాతావరణంలో సభను నిర్వహించుకోవాలని పలు సూచనలు సలహాలు గ్రామస్తులకు తెలియజేశారు.కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ పటిష్టమైన బందోబస్తు సిబ్బందితో కలిసి ఏర్పాట్లు చేశారు.

# అధికార పార్టీకి తొత్తుగా మారిన మున్సిపల్ కమిషనర్

✦ అభివృద్ధి పనులకు ఆటంకం ✦ మంత్రి దామోదరకు తప్పుడు సమాచారాలు ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు ✦ కాంగ్రెస్ నాయకులు అభివృద్ధికి సహకరించాలి ✦ అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ ✦ తెల్లాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి ✦ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మునిసిపాలిటీని ప్రగతిపథంలో నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాల్సిన మున్సిపల్ కమిషనర్ అధికారపార్టీకి తొత్తుగా మారిపోయారని తెల్లాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డిలు ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో బుధవారం దాదాపు రూ. 17 కోట్ల 82 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యలో మునిసిపాలిటీ కమిషనర్ సంగారెడ్డి చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య చిచ్చుపెట్టిన కమిషనర్, ప్రోటోకాల్ విషయంలో జనరల్ బాడీలో చేసిన తీర్మానం కాదని ఒక పార్టీకి వత్తాసు పలుకుతున్నాడని మండిపడ్డారు. మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో కమిషనర్ సహకరించకుండా రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. మహిళా చైర్పర్సన్ అని కూడా కనీస గౌరవం ఇవ్వకుండా ప్రభుత్వ కార్యక్రమాలకు కమిషనర్ ఆహ్వానించటం లేదన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘునందన్ రావు, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిల సహాయ సహకారాలు ఎల్లప్పుడు కోరుకుంటామని అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి దామోదర రాజనర్సింహకు తప్పుడు సమాచారాలిచ్చి మున్సిపాలిటీ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కార్యాలయం పక్కన ప్రభుత్వ ఫంక్షనల్ ప్రారంభోత్సవం చేయడం జరిగిందని, దానికి శిలాఫలకం ఏర్పాటు చేయకపోవడం బాధాకరంగా ఉందన్నారు. ఈనెల 26వ తారీకుతో మున్సిపాలిటీ పాలకమండలి గడువు ముగిస్తుండడంతో అంతలోపు ప్రభుత్వ ఫంక్షన్ హాల్ ముందు పాలక మండలికి సంబంధించిన శిలాఫలకము ఏర్పాటు చేయాలని సూచించారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి కార్యక్రమాలను ఇబ్బందులు పెట్టాలని ఉసిగొల్పుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. అభివృద్ధి విషయంలో అన్ని పార్టీల నాయకుడు కలిసి రావాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీకి సంబంధించిన మంజూరైన కొన్ని నిధులను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నిలిపివేసిన నిధులను మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధిని అడ్డుకోకుండా సహకరించాలని సూచించారు. అందరి సహాయ సహకారాలతో తెల్లాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పట్లోళ్ల రవీందర్ రెడ్డి, బాలాజీ (బాబ్జి), శ్రీశైలం యాదవ్, చిట్టి ఉమేష్, సుచరిత కొమురయ్య, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విభాగం అధికారులతో డివిజన్లో పర్యటించిన కార్పొరేటర్స్ సింధు

ఆదర్శ్ రెడ్డి రామచంద్రాపురం మేజర్ న్యూస్ : భారతినగర్ డివిజన్ లోని మాక్స్ సొసైటీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య గురుంచి జలమండలి అధికారులు మరియు ఇంజినీరింగ్ విభాగం తో పర్యటించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి గారు.మ్యాక్ సొసైటీ కాలనీ లో డ్రైనేజీ లీకేజీ సమస్య గురించి జలమండలి అధికారులతో పరిశీలించి మ్యాన్ హోల్స్ నీ శుభ్రం



చేసి అవసరమున్న చోట పైపులైన్ సైజ్ పెంచి కొత్త డ్రైనేజ్ పైప్ లైన్ లకు ప్రతిపాదనలు పెట్టి సమస్య కు శాశ్వత పరిష్కరం చూపాలని జలమండలి అధికారులకు ఆదేశించారు.అలాగే ఏం.ఏం.టి.ఏస్ దగ్గర కల్వర్టు పనులకు



ప్రతిపాదనలు పెట్టాలని,గుంతలు ఉన్న చోట ఇన్స్టెంట్ రిపేర్ టీం ద్వారా వెంటనే గుంతలు పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ గారు అన్నారు.ఈ కార్యక్రమం లో జలమండలి డి.జి.ఎం శివ కృష్ణ,ఇంజినీరింగ్ అధికారులు ఏ.ఈ దివ్య తేజ ,మ్యాక్ సొసైటీ కాలనీ డైరెక్టర్లు ,శ్రీనివాస్,రామ రావు, కాలనీ వాసులు పాపయ్య,యాది రెడ్డి,పాటి సత్యనారాయణ,దేవేంద్ర చారి,సలీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రెండవ రోజు గ్రామ సభలు.

## మూడు గ్రామ సభల్లో పాల్గొన్న తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమాల్లో భాగంగా రెవెన్యూ డివిజనల్ అధికారి, తూప్రాన్ ఎం. జయచంద్రారెడ్డి మనోహర్బాద్ మరియు తూప్రాన్ మండలలోని గ్రామసభలను సందర్శించి, ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు 1)కొత్త రేషన్ కార్డ్, 2) ఇందిరమ్మ ఇండ్లు, 3)రైతు భరోసా 4).ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మరియు ప్రజల నుండి వచ్చిన ప్రతి సందేహాన్ని నివృత్తి చేశారు. లబ్ధిదారుల పేర్ల ప్రజల ముందు చదివి వినిపించారు, వాటిపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, అందులో పేరు లేని వారు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చు అని, గ్రామ సభ కు హాజరు కానీ వారు ఎంపిడిఓ కార్యాలయంలోనీ ప్రజా పాలన కేంద్రం లో దరఖాస్తు చేసుకోవచ్చు అని, వాటిని కూడా విచారించి, అర్హులను జాబితా లో చేర్చమని ప్రభుత్వం ఆదేశించింది అని చెప్పారు. తూప్రాన్ మండలం కిస్టా పూర్ గ్రామంలో గ్రామసభను సందర్శించిన ఆర్ డి ఓ. మనోహరాబాద్ మండలం రాయిపల్లి గ్రామంలో కూచారం గ్రామసభను సందర్శించిన తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి.

## ఎమ్మెల్యే స్వంత గ్రామంలోని ప్రాధమిక పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభించి. లోహిత్ సాయి హాస్పిటల్

### ఫ్రీ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని పోతారం గ్రామంలో ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. లోహిత్ సాయి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రీ హెల్త్ క్యాంప్ శిబిరాన్ని సందర్శించి ఎమ్మెల్యే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరాన్ని పోతారం గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం పోతారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. ప్లాస్టిక్ నివారణ కొరకై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ బాటిల్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులందరూ గొప్పగా చదువుకొని పోతారం గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు. లోహిత్ సాయి హాస్పిటల్ వాళ్ళు ఏర్పాటుచేసిన వైద్య శిబిరం చాలా బాగుంది అని దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఈ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని వారిని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. పోతారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థి భార్గవ్ ను అభినందించిన సిపి.అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిధిలోని ఇర్కోడ్ తెలంగాణ మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న భార్గవ్ రాష్ట్ర స్థాయి లో రెండవ ర్యాంక్ సాధించిన సందర్బంగా కమిషనర్ కార్యాలయాలయంలో బుధవారం రోజున పోలీస్ కమిషనర్ అనురాధ విద్యార్థి భార్గవ్ ను అభినందించి సర్టిఫికెట్ అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థినీ విద్యార్థులు ఒక గోల్ ఏర్పాటు చేసుకొని చదువులో ముందుకు సాగాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేదించడం సులభం అవుతుందన్నారు. భార్గవను ప్రోత్సహించిన స్కూల్ హెడ్మాస్టర్ రవీందర్ గౌడ్, సోషల్ సబ్జెక్టు టీచర్లు స్నేహలత, శ్రీదేవి, అబ్బాయి తల్లి లలితను అభినందించారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన



బెజ్జంకి, నవార్యన్యాన్ : విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని ఏఎస్ఐ శంకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గీతాశ్రమ పాఠశాలలో సీపీ ఆదేశాల మేరకు షీటీం బృందం విద్యార్థులకు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,ఫోక్సో,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా.ఏఎస్ఐ శంకర్ రావు హాజరై మాట్లాడారు.మహిళా భద్రతకు ఎల్లవేళలా షీ టీం అందుబాటులో ఉంటుందన్నారు.విద్యార్థినులు ఏదైనా సమస్య తలెత్తినప్పుడు 100 లేదా షీ టీం (8712667434)కు సమాచారం అందించాలని సూచించారు.షీ టీం సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దుబ్బాక మున్సిపాలిటీ పాలకవర్గం చివరి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి..



దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మునిసిపల్ పాలకవర్గాన్ని ఉద్దేశించి దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నా గెలుపులో దుబ్బాక కౌన్సిలర్ల పాత్ర మరువలేనిదని రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ నాకు ఇచ్చిన దుబ్బాక మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ లకు నా ధన్యవాదములు తెలుపుతున్నాను అన్నారు. ఎంపీ ఎలక్షన్ అయినా ఎమ్మెల్యే ఎలక్షన్ అయినా మీ కృషి మీ నిబద్ధత నిజాయితీ వల్లే నాకు అత్యధిక మెజార్టీ వచ్చిందని అన్నారు. స్వర్గీయ సోలిపేట రామలింగారెడ్డి మీకు గతంలో టికెట్లు ఇచ్చి మిమ్మల్ని నాయకులుగా తయారు చేశారన్నారు. ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మన కర్తవ్యం అని తెలియజేశారు. దుబ్బాక పట్టణ అభివృద్ధి కోసం నేను ఎన్నో కలలు కన్నాను కానీ దురదృష్టవశాత్తు ప్రభుత్వంలో అధికారం లేకపోవడం వలన కొంచెం అభివృద్ధిలో వెనుక పడుతున్నామన్నారు,ఎలాగైనా తగినన్ని నిధులు తీసుకొచ్చి దుబ్బాక పట్టణ రూపురేఖలు మార్చుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.
దుబ్బాక నియోజకవర్గం రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే వైశాల్యంలో చాలా పెద్దది అని సరైన విధంగా దుబ్బాక నియోజకవర్గం లేదన్నారు. చేగుంట నర్సింగ్ మండలాలు మెదక్ జిల్లాకు మిగతా మండలాలు సిద్దిపేట జిల్లాకు. వివిధ మండలాలు వివిధ ఆర్డిఓ డివిజన్లకు ఉండడం వలన విద్యుత్ రంగంలో గానీ నీటిపారుదల రంగంలో గానీ విద్యారంగంలో గాని పోలీస్ డిపార్ట్మెంట్లలో గాని చాలా రకాలైన వ్యత్యాసాలు ఉండడం వలన అభివృద్ధిలో వెనుకబడుతున్నామన్నారు. దుబ్బాక నియోజకవర్గం మె-ుత్తం నాయకులు ప్రజాప్రతినిధులు మెజారిటీ గా అందరూ కూడా గులాబీ జెండా అయినా కూడా రాష్ట్రంలో ప్రభుత్వం లేకపోవడం మనకు కొంచం ఇబ్బందిగా మారిందని ఆయన తెలియజేశారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు అనేక నిధులు దుబ్బాక నియోజకవర్గం కి తీసుకొచ్చి నా వంతుగా కృషిచేసి పనులు చేయడం జరిగిందన్నారు.కానీ ఇప్పుడు గెలిచి సంవత్సరం అవుతున్నా కూడా తగినన్ని నిధులు రాకపోవడం వల్ల కొన్ని పెండింగ్ పనులు అలాగే ఉన్నాయన్నారు. తప్పకుండా భవిష్యత్తులో కూడా మీకోసం పనిచేస్తానని మీతో నా అనుబంధం విడదీయలేనిదని ఒక సోదర భావంతో మీతో ఉన్నానని ఎల్లప్పుడూ మీరు చేసిన కృషిని నా మనసులో దాచుకొని భవిష్యత్తులో మీకు మరింత చేదోడు వాదోడుగా ఉంటానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను నిరంతరం కలలు కంటున్నానని నియోజకవర్గం అభివృద్ధితో పాటు దుబ్బాక పట్టణ రూపురేఖలు మార్చాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక పట్టణ మున్సిపల్ పాలకవర్గానికి మరొకసారి తాను శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పట్టణ కౌన్సిలర్ల ను శాలువాల తో సత్కరించి వారి సేవలను కొనియాడారు.

## బేటీ బచావో బేటి పడావో పోస్టర్స్‌ను ఆవిష్కరించిన : జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యం లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయం లోని కలెక్టర్ చాంబర్ లో "బేటి బచావో బేటి పడావో" పోస్టర్స్ ని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఆవిష్కరించారు. 22 జనవరి 2025 నుండి 8 మార్చి 2025 మహిళా దినోత్సవం నాటి వరకు ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి తెలియజేయడానికి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఆడపిల్ల పేరు మీదుగా మొక్కలు నాటించడం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం(%ూజూచీణు ఖవీ% 2004) గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఆడపిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం, జెండర్ సమానత్వం గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టరు తెలిపారు.గత సంవత్సరం ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన మొదటి 10 మంది విద్యార్థినులకు గణతంత్ర దినోత్సవం జనవరి 26 సందర్భంగా సన్మాన కార్యక్రమం, ఇతరత్రా అంశాల గురించి పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు, గ్రామ స్థాయి నుండి మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు.



ఆడపిల్లల్ని పుట్టనిద్దాం-ఆడపిల్లల్ని రక్షిద్దాం-ఆడపిల్లల్ని చదవనిద్దాం-ఆడపిల్లల్ని అన్ని రంగాలలో ప్రోత్సహిద్దాం. అనే నినాదంతోని వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, సూపరింటెండెంట్ విజిత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ వాసవి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బుదవారం రోజున స్థానిక దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. దుబ్బాక నియోజకవర్గంకు చెందిన వివిధ మండలాల బాధితులకు సి ఎం రిలీఫ్ ఫండ్ చె క్కులను(ముఖ్యమంత్రి సహాయనిది) లబ్ధిదారులకు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్బంగా ఈ సందర్బంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సి ఎం రిలీఫ్ ఫండ్ సహాయనిది ని అందరు సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తులు ఉంటే క్యాంప్ కార్యాలయయంలో అందజేయాలని కోరారు.ప్రజలకు ఎల్లప్పుడూ దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. లబ్దిదారులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రజా పాలనా కార్యక్రమం లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 18 వ వార్డు, ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న టీజీఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం కోసం ప్రభుత్వ పాలన గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజా పాలన, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం పతకాలు అందుతాయాన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనిపల్లి సత్యనారాయణ, సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, కౌన్సిలర్ నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల ప్రేమ్ కుమార్, సాబేర్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## చేగుంట నుండి దుబ్బాక మీదుగా సిరిసిల్ల వరకు
### జాతీయ రహదారి మంజూరి చేయించాలని
### మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు వినతి పత్రం అందజేసిన దుబ్బాక డెవలప్మెంట్స్ పోరం అధ్యక్షులు శ్రీకాంత్



దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గంలోని చేగుంట నుండి దుబ్బాక మీదుగా సిరిసిల్ల వరకు జాతీయ రహదారి మంజూరు చేయించాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కు దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ వినతిపత్రం అందజేశారు. దుబ్బాక నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారులు ఎక్కువగా లేవని మెరుగైన రవాణా సౌకర్యం కోసం మంచి రహదారులు అవసరమన్నారు. చేగుంట నుండి దుబ్బాక ముస్తాబాద్ మీదుగా సిరిసిల్ల సమీపంలోని వెంకటాపూర్ వరకు 80 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా మార్పిడి చేయించి భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ రహదారి నిర్మాణం చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం ప్రతినిధులు రాజు చంద్రశేఖర్ వెంకటేష్, బిజేపి నాయకులు ఉపేందర్,బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 220 కోట్ల రూపాయలతో ఆదర్శ మున్సిపాలిటీగా తెల్లాపూర్
### ప్రతి వార్డును అభివృద్ధికి ప్రతీకగా నిలిపాము..
### ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి
### ఒకే రోజు 17 కోట్ల 82 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

తెల్లాపూర్ మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ మున్సిపాలిటీగా





తీర్చిదిద్దామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం మేజర్ న్యూస్ద: బుధవారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో 17 కోట్ల 82 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్ లతో కలిసి..శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల ఆర్థిక అభ్యున్నతి, అభివృద్ధికి పాటుపడిన వారే నిజమైన నాయకులు అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం ప్రతి వార్డులో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు, రేడియల్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, జలమండలి రిజర్వాయర్లు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేశామని తెలిపారు. భవిష్యత్తులోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఒకే రోజు 17 కోట్ల 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి సుచరిత కొమరయ్య చిట్టి ఉమేష్ బాబ్జి మయూరి రాజు గౌడ్ నాగరాజు శ్రీశైలం , కో ఆప్షన్స్ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### 25 ప్రజా ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయండి : జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి భాస్కర్




దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని బుదవారం రోజున దుబ్బాక లో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. భాస్కర్ మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారథి సిపిఎం పార్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలు 2025 జనవరి 25-28 తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 25న జరిగే భారీ ప్రదర్శన బహిరంగసభ ఉంటుందనీ తెలిపారు. కార్మికులు రైతులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలతో బడా కార్పొరేట్లకే ఉపయోగపడుతున్నాయి తప్ప సామాన్య పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా లేవని, విమర్శించారు. దేశంలో నిరుద్యోగం నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదని విమర్శించారు. విద్య, వైద్యం ప్రభుత్వ రంగాల ప్రైవేటీకరణ మహిళలు దళితులు గిరిజనులు మైనారిటీలు బలహీన వర్గాలపై దాడులు కొనసాగుతున్నాయని మండిపడ్డారు. సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకుల పేదల కోసం పోరాడుతున్న సీపీఎం ను బలపరచాలని అన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేవారికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని, ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలని అన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాసేందుకు రాష్ట్రాల హక్కులను హరించేందుకు పూనుకుంటున్న బీజేపీ విధానాలను ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యం లౌకిక విలువల కోసం పోరాడేందుకు సీపీఎం వామపక్ష ఉద్యమం బలపడాలని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వాల పై పోరాడుతుందని అన్నారు. జనవరి 25న జరిగే బహిరంగసభలో ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు కార్మికులు అధిక సంక్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ నాయకులు ఎండీ సాజిద్ బత్తుల రాజు మెరుగు రాజు లక్ష్మినర్సయ్య ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**- ప్రజా పాలనకు నిదర్శనం గ్రామసభలు - సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ : చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి**



కొండాపూర్ మేజర్ న్యూస్ :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా రేషన్ కార్డు లు. ఇందిరమ్మ ఇండ్లు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. రైతు భరోసా నాలుగు పథకాలను అమలు చేసే ప్రక్రియలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా పథకాల ఎంపికను గ్రామసభల ద్వారా నిర్వహించడం ప్రజాపాలనకు నిదర్శనమని గంగారంలో నిర్వహించిన గ్రామ-సభలో పాల్గొన్న టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే నెంబర్ వన్ అని ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వా నిధి అన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కోసం రైతు భరోసాను భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల సహాయం రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులను అందిస్తున్నామన్నారు ఈనెల 26 నుండి ఈ పథకాల అమలు చేస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అర్హులైన వారు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోకపోతే గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటలక్ష్మి. ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్. ఎంపీడీవో శ్రీనివాస్. ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు. సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ . పంచాయతీ కార్యదర్శులు మంజుల. రజిని. ప్రసన్న. కాంగ్రెస్ నాయకులు. గ్రామస్తులు. లబ్ధిదారులు. దరఖాస్తుదారులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీలకు బిజెపి సముచిత స్థానం కల్పించిన ఘనత నరేంద్ర మోడీజీది



కుకునూరుపల్లి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కుకునూర్ పల్లి మండల కేద్రంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఏలేశ్వరం నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పలువురు బిజెపి ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, మండల బిజెపి అధ్యక్షుడు అనుమల సంపత్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, మండల ఉపాధ్యక్షుడు బోనాల రాజు, హాజరు కావడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూల మాల వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, భారత ప్రధానమంత్రి శ్రీనరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది. రాజ్యాంగ నిర్మాత భారతరత్న గౌరవనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థలు అభివృద్ధిలో పటు పేదలు, అణగారిన వర్గాల, సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి. రాజ్యాంగ వం-త్మానానికి భవిష్యత్ కు మార్గదర్శి నేడు ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మిచడమే అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించి రామ్ నాథ్ కోవింద్, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ద్రౌపది మురుము, రాష్ట్రపతి చేసి దేశ అత్యున్నత పదవులు ఇచ్చిన ఘనత బిజెపి నరేంద్ర మోదీ అన్నారు, ఎస్సీ ఎస్టీ బస్తీలలో కళాశాలలో, హాస్టల్, సందర్శనలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌరారం కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శిలు, పాపగౌని సదానంద గౌడ్, రెడ్డమైన నాగరాజ్, ఉపాధ్యక్షులు కూరేల్ల నాగేందర్ రెడ్డి, గట్టు అనిల్ వివిధ మోర్చా అధ్యక్షులు గుర్రాల స్వామి, తుడుం నాగజ్యోతి డాకురు స్వామి, మండల నాయకులు, కార్యకర్తలు, బుతు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటో కాల్ పై మండిపడుతున్న బి ఆర్ఎస్ నాయకుల

**స్థానిక ఎమ్మెల్యే ఎంపీ ఫొటోస్ లేకుండానే గ్రామసభల ముత్యం ప్రవీణ్ కుమార్.**



కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు నర్సాపూర్ కాంసెన్సీ అన్ని గ్రామాలతో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ-సభలో ప్రొటోకాల్ రగడ చోటుచేసుకుంది. గ్రామసభకు అధికారులు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిమరియు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంబంధించిన ఫోటోలు ప్లెక్సీ మరియు ఇతర సంబంధించిన పత్రాలలో గాని స్థానిక ఎమ్మెల్యే ఎంపీ గారి ఫోటోలు లేకుండానే గ్రామాలలో ప్రజా పాలన సంబంధించిన సభలో నిర్వహిస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ పార్టీ నాయకులు అధికారులపై కాంగ్రెస్ నాయకులపై ఫోటో కాల్ పాటించాలని మండి పడుతున్నారు ఇటువంటి చర్యలు ను ఖండిస్తున్నట్లు బి ఆర్ఎస్ నాయకులు తెలియజేశారు స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి ఫోటో గ్రామసభ ప్లెక్సీలో లేదంటూ బి ఆర్ఎస్ నాయకులుఅధికారులతో వాగ్వివాదానికి దిగుతున్నారు. దీనితో గ్రామసభలో కొంతసేపు గందరగోళం నెలకొంటుంది. స్థానిక ఎమ్మెల్యే ఫోటో లేకుండా గ్రామసభ ఎలా నిర్వహిస్తారు అంటూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు అధికారులను నిలదీశారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన డెమోక్రటిక్ ఉపాధ్యాయులు




కొండపాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని మార్పడగా ప్రభుత్వ పాఠశాలలో డెమొక్రటిక్ ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ను ఉపాధ్యాయులు బుధవారం విడుదల చేశారు డెమొక్రటిక్ ఫెడరేషన్ ఉపాధ్యాయ జిల్లా ఉపాధ్యక్షులు వాటి చంద్రబాబు రాష్ట్ర కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 2025 సంవత్సరం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించి మాట్లాడారు ఉపాధ్యాయ సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేసేటటువంటి సంఘంగా అభిమానించారు ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో నా వంతు కృషి చేస్తున్నామని వారు అన్నారు ప్రభుత్వ నుండి రావాల్సిన పెండింగ్ డి ఏ లను పి ఆర్ సి లు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు జిఓ 317 ను సవరించి ఉపాధ్యాయులకు పర్యాయ న్యాయం చేయవలసిందిగా వారు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బైరయ్య ఉపాధ్యాయులు శ్రీనివాస్ అంజయ్య రంగారావు బాలయ్య గీత కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలలో గ్రామసభలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ పథకాల అమలు పై గ్రామాలలో అధికారులు గ్రామసభలు బుధవారం సైతం నిర్వహించారు.. పేట మండల పరిధిలోని బుజరాన్ పల్లి.. శివాయ పల్లి.. వెంకటాపూర్ గ్రామాలలో తాసిల్దార్ గ్రేసీ బాయ్ అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు.. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు.. ఈ కార్యక్రమంలో పేట ఎంపీడీవో రఫిక్ ఉన్ని సా.. ఏవో నాగభూషణ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ . సంబంధిత అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## సంగారెడ్డి నాయీ బ్రహ్మణ సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### -నాయీ బ్రాహ్మణులు రాజకీయంగా రాణించాలి -రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి:నాయీ బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సంగారెడ్డి పట్టణ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలో నాయీ బ్రాహ్మణులు ఎక్కువగా ఉన్నా రాజకీయంగా అభివృద్ధి సాధించలేదన్నారు. ఐకమత్యంతోనే అభివృద్ధి సాధించగలమని పిలుపునిచ్చారు. అనంతరం సంగారెడ్డి పట్టణ కమిటీ నూతన అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సంగారెడ్డి పట్టణ గౌరవ అధ్యక్షులుగా దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాయినాథ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా రాంజోల్ ప్రభు, సహాయ కార్యదర్శిగా మురహరి, కోశాధికారిగా శేఖర్, ఉప కోశాధికారిగా స్వాగత్ ప్రభు, ప్రచార కార్యదర్శిగా కుమార్, సలహాదారులుగా పెంటయ్య, వీరభద్ర అంజయ్య, రామచందర్, దుర్గేష్, యూత్ గౌరవ అధ్యక్షులుగా ఆంజనేయులు, అధ్యక్షులుగా చరణ్, ప్రధాన



కార్యదర్శిగా రాము, ఉప అధ్యక్షులు రాజు, సహాయ కార్యదర్శిగా సాయికిరణ్, హనుమంతు, కోసదకరి రాజు, ప్రచార కార్యదర్శిగా నితిన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమేష్, శ్రీహరి, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఆకాశావేణి, జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం ప్రధాన కార్యదర్శి రాజారామ్ కోశాధికారి సత్యం, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు చేర్యాల ఆంజనేయులు, వీరన్న, జిల్లా మహిళ అధ్యక్షురాలు అనసూయ, జిల్లా యువజన అధ్యక్షులు మరేపల్లి నర్సింహులు, నాయకులు సంగమేష్, రాజు, నిరంజన్, శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

### - ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న కన్స్యూమర్ ఫోరం జిల్లా కమిటీ





దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభుని పల్లి గ్రామములో ఫుడ్ పాయిజన్ కిడ్నీ సంబంధిత వ్యాధికి (డయాలసిస్) గురైన జర్నలిస్టు కన్స్యూమర్ ఫోరం జిల్లా సెక్రెటరీ భాస్కర్ రెడ్డి తల్లితండ్రులు గత నెల డిసెంబర్ 9 న సూరారంమల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం అడ్మిట్ అయ్యారు. ఈ మేరకు అక్కడి వైద్యులు సుమారు నెల రోజులకు పైగా వైద్య పరీక్షలు చేసి చికిత్సలు అందించి ఇటీవల డిశ్చార్జ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న అంబేద్కర్ నేషన్ అవార్డు గ్రహీత గుర్రాల శ్రీనివాస్ కన్స్యూమర్ ఫోరం జిల్లాఅధ్యక్షులు కంబాల రవీందర్ కన్స్యూమర్ ఫోరం జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలో కలిసి పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మాజీ సర్పంచ్ కి టిసిఎఫ్ పరామర్శ ఎమ్మార్పీఎస్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కరికే శ్రీనివాస్ కి ఇటీవల హార్ట్ సర్జరీ అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న అంబేద్కర్ నేషన్ అవార్డు గ్రహీత గుర్రాల శ్రీనివాస్ కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కంబాల రవీందర్ సభ్యులతో కలిసి పరామర్శించారు. అనంతరం ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పి గంగారాం కన్స్యూమర్ ఫోరం, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా ఈసీ మెంబర్లు బండమీది మల్లయ్య దుబ్బాక పర్యారాములు సుంకరి యాదగిరి తదితరులు ఉన్నారు.

## ఉమ్మాపూర్, నాగారంలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు.



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయుట కోసం హుస్నాబాద్ మండలం ఉమ్మపూర్ గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ తాత్కాలిక కమిటీని స్టేట్ కమిటీ మెంబర్, ఎంఈఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్ మాదిగ నేతృత్వంలో మండల అధ్యక్షుడు కొలుగూరి అశోక్ మాదిగ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బెజ్జంకి విశ్వనాథం మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గుగ్గిళ్ళ సాగర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా వాటు శ్రావణ్ మాదిగ, గుగ్గిళ్ళ మల్లేష్ మాదిగ, సహాయ కార్యదర్శిగా డప్పు రాజమల్లు మాదిగ, బెజ్జంకి వెంకటయ్య మాదిగ, కోశాధికారిగా బెజ్జంకి శంకర్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా బెజ్జంకి వీరయ్య, బెజ్జంకి ప్రదీప్, గంగారం సదానందం, మేరుగు రమేష్, గుగ్గిళ్ళ రమేష్, గౌరవ అధ్యక్షులుగా బెజ్జంకి బాబు మాదిగ, బెజ్జంకి రాజయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం నాగారం గ్రామంలో సైతం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పొన్నాల వెంకటయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా అంబాల అశోక్ మాదిగ, ఉపాధ్యక్షులుగా గుగ్గిల్ల రాజశేఖర్ మాదిగ, కొమ్ము వెంకటేష్ మాదిగ, సహాయ కార్యదర్శిగా ఖాతా శ్రీకాంత్ మాదిగ, తిప్పారపు సమ్మయ్య మాదిగ, పొన్నాల ప్రభాకర్ మాదిగ, కోశాధికారిగా గాజుల అశోక్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా కొమ్ము రవి, గుగ్గిల్ల తిరుపతి ,ఎర్రవెల్లి తిరుపతి, పొన్నాల సదానందం అంబాల సమ్మయ్యలను ఎన్నుకున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2002 2004 నర్సాపూర్ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం రెండో సంవత్సరం విద్యార్థులు విద్యార్థులు నర్సాపూర్ పట్టణంలోని
యాదవ ఫంక్షన్ హాల్ లో ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకొని 22 సంవత్సరాల తర్వాత జరుపుకోవడంతో సంతోషం వ్యక్తం చేసుకుని ఒకరికొకరు సంతోషం వ్యక్తం చేసి డాన్సులు మిమిక్రీలు చేసుకుంటూ ఒకరికొకరు ఆనందంగా పలకరించుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాలకృష్ణ గౌడ్ సత్యనారాయణ యాదవ్ శేఖర్ ఆంజనేయులు నాగరాజు శ్రీనివాస్ గౌడ్ రమాకాంత్ స్వామి రమేష్ మల్లేష్ ప్రభాకర్ మధు నాగరాజు రమేష్ శివ సంతోషా నాగలతా జ్యోతి అర్పిత సంధ్య సునీత విజయ సంగీత వరలక్ష్మి.

## కూడవెల్లి రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక ఆర్సీ/అక్బర్ పేట భూంపల్లి సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అక్బర్పేట్ -భూంపల్లి మండల పరిధిలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి స్వామి వారికీ ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. కూడవల్లి రామలింగేశ్వర స్వామి దయతో దుబ్బాక నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు కోరారు. ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఈ జాతర చాలా ప్రసిద్ధి చెందిందని ఉమ్మడి మెదక్ జిల్లా నుండి కాకుండా తెలంగాణలోని అన్ని ప్రాంతాల నుండి మహారాష్ట్ర నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధికారులకు జాతరకు సంబంధించిన ఏర్పాట్ల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎమ్మెల్యే గారు వారికి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య. ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండుసార్లు ఎంపీగా ఇప్పుడు ఎమ్మెల్యేగా

### కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాకకు ఏం చేశారు ?

**- గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**- ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో పాల్గొని ఇప్పుడు ప్రోటోకాల్ గురించి మాట్లాడడం సిగ్గుచేటు**

**- దుబ్బాక అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**- చెరుకు శ్రీనివాస్ రెడ్డిని దుబ్బాక అభివృద్ధిని అడ్డుకుంటే తరిమికొడతాం**

**: దుబ్బాక బ్లాక్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ , మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత**




దుబ్బాక ఆర్సీ/ అక్బర్ పేట భూంపల్లి సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత సీనియర్ నాయకులు భూంపల్లి భీంరావు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డిని దుబ్బాక నియోజకవర్గం ప్రజలు రెండుసార్లు ఎంపీగా ఇప్పుడు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపిస్తే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ దుబ్బాక ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ దుబ్బాక ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అని తెలిపారు. గత పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాలలో అధికారికంగా పాల్గొని ఇప్పుడు మీరు ప్రోటోకాల్ గురించి విమర్శలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. వాటికి సంబంధించిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయి. రండి బహిరంగ చర్చ చేద్దాం దీనికి మీరు సిద్ధమా అని డిమాండ్ చేశారు. దుబ్బాక అభివృద్ధిని చెరుకు శ్రీనివాస్ రెడ్డిని అడ్డుకోవాలని చూస్తే తరిమి కొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్ తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్ మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మండల ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి బాల గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కమటం మల్లేశం సేవాదళ్ అధ్యక్షులు పాతూరి భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుద్దోజి ప్రభాకర్ చారి కడవెరుగు రమేష్, ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి కూతురి చందు ఉద్ధమారి సతీష్, పల్లె సుధాకర్, బోరెడ్డి హనుమంత రెడ్డి ఉద్ధమారి నవీన్ పోతారం నవీన్ జీడిపల్లి రమేష్, బి యాదగిరి తిప్పనబోయిన విజయ తిప్పనబోయిన యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలిచిన గూడెం మహిపాల్ రెడ్డి ఆరోగ్య బీమా

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమ కోసం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అందించిన వ్యక్తిగత ఆరోగ్య భీమా జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలిచింది. రామచంద్ర పురానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కుమారుడు సుమంత్ రాజ్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ అందించిన ఆరోగ్య భీమా ద్వారా సుమారు 12 లక్షల రూపాయల ఆరోగ్య భద్రత సహాయం అందింది. గత సంవత్సరం క్రితం సైతం ఇదే జర్నలిస్టు కుటుంబ సభ్యులకు సుమారు 6 లక్షల రూపాయల వరకు ఆరోగ్య భీమా క గురించి పొందారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అందించిన ఆరోగ్య భీమా ద్వారా తన కుమారుడు పూర్తి ఆరోగ్యవంతుడు అయ్యాడని జర్నలిస్ట్ ఆనందం వ్యక్తం చేశారు.



# ఘర్షణ వాతావరణం లో ప్రజా పాలన గ్రామ సభ

● మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి వర్గీయుల మధ్య తోపులాట ● ఇద్దరిదీ ఒకే గ్రామం కావడంతో మైకు దగ్గర వచ్చిన పంచాయతీ ● ఇరు వర్గాలను శాంతింపజేసిన పోలీసులు




మద్దూర్/మేజర్ న్యూస్ : ప్రజా పాలన గ్రామసభలో బిఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీల నాయకులు ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఒకరిపై ఒకరు పిడుగులు గుద్దుకున్న సంఘటన మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభ మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన గ్రామసభకు స్పెషల్ అధికారి రాధిక ఎంపీడీవో రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ఆహార భద్రత రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల లిస్టును చదివి గ్రామస్తులకు వివరించారు గ్రామ సభ సజావుగా సాగుతున్న ఈ క్రమంలో సమావేశానికి నర్సాయ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జనగామ డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరు అయ్యారు సభ వేదికపై ఉన్న చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించిన అనంతరం కొమ్మూరి ప్రతాపరెడ్డిని మాట్లాడవలసిందిగా కోరడంతో కొమ్మూరి ప్రతాపరెడ్డికి ఇచ్చిన మాదిరిగానే తనకు మైకు ఇవ్వాలని అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అనడంతో జీవన్ రెడ్డి నీకు ఏం అర్హత ఉందని మైకు ఇవ్వాలని నీకు మాట్లాడే అర్హత లేదని మాజీ ఎంపీపీ ని అనడంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది దీంతో బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు తోపులాట చేసుకొని ఒకరిపై ఒకరు పిడుగులు గుద్దుకున్నారు కుర్చీలు ఇరగొట్టి ప్రజా పాలన గ్రామసభ ను ఒక్కసారిగా ఘర్షణ గ్రామ సభగా మారడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు పోలీసులు ఇరు వర్గాలను శాంతింప చేసి మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డిని నిర్బంధించారు. అనంతరం కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కావాలనే అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు నేను పుట్టిన ఊరుని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు సోనియా గాంధీ రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో నియోజకవర్గ ఇంచార్జ్ గా ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని ఆయన తెలిపారు నర్సాయపల్లి గ్రామపంచాయతీకి ఎనిమిది లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు గ్రామంలోని ప్రతి వాడను సీసీ రోడ్డు వేసి అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు గ్రామంలో మహిళా భవనం నిర్మిస్తానని రేషన్ కార్డు ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు శంభు దేవాలయం వారోత్సవాలు



కొండపాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో స్వయంగా వెలిచిన స్వయంభు శంభు దేవాలయ వారవోత్సవాలు ఈనెల 24 నుండి 26 తేదీ వరకు ఘనంగా బ్రహ్మోత్సవాలు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ మంచాల శ్రీనివాస్ తెలిపారు 24వ తేదీ శుక్రవారం ఉదయం శనీశ్వరుని పూజ రూమ్ కుమార్చన మూలవిరాట్ కార్యక్రమాలు సాయంత్రం బండ్లు తిరగడం నిర్వహించడం జరుగుతుందని అన్నారు 25 శనివారం ఉదయం స్వామివారి మహోత్సవ కార్యక్రమం పూర్వ ఏకాదశ రుద్రాభిషేకం శంభో దేవాలయానికి అల్లాభిషేకం మూలవిరా ట్ అలంకరణ లక్ష్మీ గణపతి హోమం నవగ్రహ రుద్రాభిషేకం సాయంత్రం డిస్టిక్ కుంబాల నిర్వహణ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రసాద వితరణ జరుగుతుంది 26 ఆదివారం ఉదయం సారీ వారి ఎదుర్కోలు నిర్వహించి 11 గంటల 45 నిమిషాలకు శివ పార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నామని అనంతరం అన్నదాన కార్యక్రమం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు స్వామి వారి రథోత్సవం నిర్వహించబడుతుంది తెలిపారు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి కృప కటాక్షాలు ఉండగలరని ఆలయ కమిటీ సభ్యులు ఉంటారు.

# 4వ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

సంగారెడ్డి మేజర్ న్యూస్ : నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్ర శేఖర్, TGEJAC చైర్మన్ TNGO జిల్లా అధ్యక్షులు ఎం.డి.జావీద్ అలీ, నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఎం.డి.షరీఫ్, కార్యదర్శి జె.నాగరాజ్ ల చేతుల మీదుగా క్యాలెండర్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, టి.ఎన్జీ.వో జిల్లా కార్యదర్శి వి.రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి వెంకట్ రెడ్డి, కోశాధికారి జి.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి అసోసియేట్ అధ్యక్షులు పి. అశోక్,కోశాధికారి A. ప్రభాకర్, జిల్లా నాలుగో తరగతి ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని



విజయవంతం చేశారు.

## కాళ్ళకల్ గ్రామ శివారులో తలపెట్టిన దక్షిణేశ్వర్ కేదారీనాథ్ ఆలయం నిర్మాణ

### ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్




తూప్రాన్ :మేజర్ న్యూస్ : మనోరహాబాద్ మండలం కాలాకల్ శివారులో పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ శాలువా కప్పి స్వాగతం పలికిన రాష్ట్ర సర్పంచుల సంఘం ఉప అధ్యక్షులు కాళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా కాలాకల్ గ్రామ శివారులో నిర్మించే తలపెట్టిన దక్షిణేశ్వరి ఆలయ నిర్మాణం పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కాలకల్ గ్రామంలో ఇతర రాష్ట్రాల నుంచి అనేక వలస కూలీలు ఇండస్ట్రీ ఏరియా ఉండడంవల్ల వల్ల అనేక జాతుల వారు నివసిస్తుంటారు కేదార్నాథ్ ఆలయం నిర్మాణం చుట్టుపక్కల మండలాలలో ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు, అనే ఉద్దేశంతోనే కేదార్నాథ్ ఆలయం నిర్మించడం సంతోషకరమని, దేశంలో నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి వచ్చి తెలంగాణ గొప్ప సంస్కృతి భిన్నత్వంలో ఏకత్వం గొప్ప సంస్కృతి మన దేశం కాబట్టి కేదార్నాథ్ ఆలయం నిర్మించడం ఇతర రాష్ట్రాలను చూసిన వారికి సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.

## కుకునూరుపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా చిన్నరాజీగాని కిషన్ మాదిగ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బుధవారం మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడుగా చిన్నరాజీగాని కిషన్ మాదిగ ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఏలేశ్వరం నాగరాజు మాదిగ, సలహాదారులుగా బూరుగు యాదగిరి,కర్రోళ్ల కనకయ్య చిన్నరాజీగాని మధు,నరేష్,కిష్టయ్య లను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాదిగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాదిగ మాట్లాడుతూ నూతన మండలానికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా ఎన్నుకోవడం సంతోషంగా భావిస్తున్నారని, మండల ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు కుల పెద్దలకు జిల్లా అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలుపుతూ సామరస్యంగా నాయకులతో కలిసి పనిచేసి ఎమ్మార్పీఎస్ పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



బెజ్జంకి,సూర్యన్యూస్: ఎస్టీయూ ఉపాధ్యాయ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎంఈఓ మహతిలక్ష్మి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ బుధవారం మండల పరిధిలోని బేగంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్,ఆ శాఖ మండలాధ్యక్షుడు నారోజు శంకరాచారి,ఉపాధ్యాయులు పుల్లూరు ప్రభాకర్,శ్రీరాం శ్రీనివాస్,బోనాల రాజేందర్, నరసింహారెడ్డి,తిరుపతి,రేణుక,రూప తదితరులు పాల్గొన్నారు.